# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రారంభ పరీక్ష (Pre – Test) – 2012 - 13

**తరగతి : 4వ**

**విషయం : తెలుగు**

---

1. **కింది పదాలు చదవండి.**

   వనజ, కొడుకు, భీముడు, చెవుటూరు, పనసపండు

   పూలరథం, నీటికెరటం, హాలాహలం, జీవితాంతం, కలసిమెలసి

2. కింది వాక్యాలు చదవండి

   అ). అమ్మ చెప్పిన కథలంటే ఇష్టం

   ఆ). పిచ్చుక కిచ్ కిచ్ మంటూ ఎగిరింది.

   ఇ). మా ఊరు మవ్వలపాలెం

   ఈ). నాన్న కొన్న చెప్పులు చాలా బాగున్నాయి.

   ఉ). కర్రావుకు ఎర్ర దూడ పుట్టింది.

3. **కింది పేరా చదవండి. ఒత్తు పదాలు కింద గీత చదవండి.**

నక్క కొబ్బరి తోట చూసింది. కొబ్బరికాయలు చూడగానే దాని నోరు ఊరింది. చుట్టు ప్రక్కల చూసింది. ఎగిరి ఎగిరి దూకింది. కొబ్బరి కాయలు అందలేదు. అందని కొబ్బరి గట్టిదని, శ్రమ పడటం వృధా అనుకొని అడవిలోకి వెళ్ళిపోయింది.

4. కింది వాటిని జతపరచండి. చదవండి.

| | |
|---|---|
| సజ్జ చేనులో | మువ్వలగంట |
| బస్సు ఎక్కి | నెలవంక |
| ఎద్దు మెడలో | బుజ్జిమేక |
| అమ్మ చేతిలో | పాలబువ్వ |
| ఆకాశంలో | ఊరికి పోతాము |

5. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

అడవి అంతా సందడిగా ఉంది. చిలకమ్మ పెళ్ళికి పక్షులు, జంతువులు వచ్చాయి. కప్పలు బెకబెకమని డప్పులుకొట్టాయి. తుమ్మెదల నాదంతో అడవి అంతా మారుమోగింది. నెమలి పురివిప్పి ఆనందంగా నాట్యం చేసింది. కోకిలమ్మ కమ్మనిపాట పాడింది. ఆనందంగా చిలకమ్మ పెళ్ళి జరిగింది.

అ. చిలకమ్మ పెళ్ళికి ఎవరొచ్చారు?

ఆ. చిలకమ్మ పెళ్ళిలో డప్పు కొట్టిందెవరు?

ఇ. పాటపాడిందెవరు?

ఈ. నాట్యం చేసిందెవరు?

ఉ. అడవి అంతా సందడిగా ఎందుకు ఉంది?

6. కింది కథను చదవండి. కొన్ని పదాలకు ఒత్తులు లేవు. వాటిని గుర్తించి. కింద గీత గీయండి. సరయిన ఒత్తుల చేర్చి కథను చదవండి.

అనగనగా ఓ అమ్మాయి. ఆ అమాయి పేరు వేద. ఆమెకు బొమ లంటే ఇషం. వాళ్ళ మామయ్య ఊరికి వెళింది. ఆ ఊరి సంతలో అందమైన కొయ బొమలను చూసింది తాతయను ఆ బొమను కొనమని అడిగింది.

7. సరియైన పదాలను ఖాళీలలో రాయండి.

బువ్వ, బిడ్డ, కన్నతల్లి, జన్మభూమి, పుణ్యపురుషులు

అ. పురుషులందు ........................ వేరయా

ఆ. భరత .......................... వనుచు మరువకెపుడు

ఇ. స్నానమైన పిదప వేడి .................... తినుము

ఈ. ..................... కంటే స్వర్గంబు వేరేది

ఉ. కష్టబెట్టబోకు .................... మనసు

8. "చిలకమ్మ పెళ్ళి" పాటం చదవండి. ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు వెతికి చెప్పండి (చిలకమ్మపెళ్ళి, గేయంను నల్లబల్ల, చార్టుపై రాసి ప్రదర్శించాలి)

9. ఉక్తలేఖనం, ఏవేని పది పదాలు ఉక్తలేఖనం చెప్పండి. వీటిలో నాల్గు సరళ పదాలు, మూడు ద్విత్వపదాలు, మూడు సంయుక్త పదాలు ఉండేలా చూడండి.

10. కింది అక్షరాల ఆధారంగా 5 పదాలు రాయండి.

న     త     ల     ప     క     అ     క్క     బ     యి త్తా ట్టు     చె

ఉదా॥ తల 1............ 2............. 3................ 4........... 5.........

11. కింద ఇచ్చిన ఒత్తులతో మూడేసి పదాలు రాయండి.

| గ్గ | త్త | న్న | మ్మ |
|---|---|---|---|
| ............ | ............ | ............ | ............ |
| ............ | ............ | ............ | ............ |
| ............ | ............ | ............ | ............ |

12. మీ కుటుంబ సభ్యుల పేర్లు రాయండి.

13. తప్పులు సరిచేసి రాయండి.

అ. కుదేలు ........................... ఆ. సిహం ......................

ఇ. చుకలు ........................ ఈ పనసపడు ................

14. చివరి అక్షరంతో పదం రాయండి.

కడ ప ...................... పనస ...................................., ................., ......................

15. చెట్టు గురించి కింద ఇచ్చిన ఆధారాలతో వాక్యాలు రాయండి.




ఉదా॥ చెట్ల ఆకులు పచ్చగా ఉంటాయి.

అ. ..................................................

ఆ ..................................................

ఇ ..................................................

ఈ ..................................................

ఉ ..................................................